తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
వరంగల్ | శనివారం - 14 - ఫిబ్రవరి 2026 | సంపుటి:3 | సంచిక:257 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in

ఫలించిన కవిత వ్యూహం..

## వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ జెండా



ప్రధాన పార్టీలకు చెక్

10లో 8 వార్డులు కైవసం

2లో

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో

## జనసేన బోణి

నేరేడుచర్ల 14వ వార్డులో విజయం

యువత మద్దతుతో గెలుపు

తెలంగాణలో బలపడే దిశగా సంకేతం

2లో

## మధిరలో టీడీపీ హ్యాట్రిక్ విజయం

17వ వార్డులో ములకలపల్లి వినయ్ కుమార్ గెలుపు

128 ఓట్ల మెజారిటీతో స్పష్టమైన ఆధిక్యం

పోటీ చేసిన మూడు స్థానాల్లోనే విజయం

2లో

తెలంగాణ మున్సిపల్ పోరులో

# కాంగ్రెస్ ప్రభంజనం



116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఖాతాలో 66 స్థానాలు

**2,582 వార్డుల్లో 1,347 స్థానాలు హస్తం వశం**

13 మున్సిపాలిటీలతో రెండో స్థానంలో బీఆర్ఎస్

**37 చోట్ల హంగ్.. ఛైర్మన్ పీఠాలపై ఉత్కంఠ**

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. శాసనసభ ఎన్నికల తర్వాత జరిగిన ఈ కీలక పోరులో మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా తన రాజకీయ పట్టు నిలబెట్టుకుంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ప్రజలు మద్దతు తెలిపినట్లుగా ఈ ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి.
ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఏకంగా 66 చోట్ల విజయం సాధించింది. మొత్తం 2,582 వార్డులకు గాను 1,347 వార్డుల్లో హస్తం గుర్తు అభ్యర్థులు గెలుపొందారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితి 13 మున్సిపాలిటీలు, 717 వార్డులతో రెండో స్థానానికి పరిమితమైంది. భారతీయ జనతా పార్టీ 261 వార్డుల్లో, స్వతంత్ర అభ్యర్థులు 256 వార్డుల్లో విజయం సాధించారు.
మరో 37 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో హంగ్ పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతాల్లో ఛైర్మన్ పదవుల కోసం స్వతంత్రులు, చిన్నపార్టీల మద్దతు కీలకంగా మారనుంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మిగతా 2లో..

కరీంనగర్‌లో కమల వికాసం..

## బీజేపీ ఖాతాలో మేయర్ పీఠం

66 డివిజన్లలో 33 స్థానాలు బీజేపీకి..

ఎక్స్‌ఆఫీషియో ఓటుతో మేజిక్ ఫిగర్ పూర్తి

బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం



కరీంనగర్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్నప్పటికీ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం కమలం వికసించింది. మొత్తం 66 డివిజన్లలో జరిగిన పోటీలో భారతీయ జనతా పార్టీ 33 స్థానాలు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ 12, భారత రాష్ట్ర సమితి 9, ఆల్ ఇండియా మజ్లిస్‌ఎఇత్తెహాదుల్ ముస్లిమీన్ 7, ఇతరులు 5 స్థానాలకు పరిమితమయ్యారు. మేయర్ పీఠానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 34 కాగా, బీజేపీ 33 స్థానాలతో మెజారిటీకి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్‌ఆఫీషియో ఓటు బీజేపీకి కీలకంగా మారింది.

మిగతా 2లో..

### నాది..రేవంత్ రెడ్డిది లక్కీ జోడి: మహేష్ కుమార్ గౌడ్

- సమన్వయంతో పార్టీ ముందుకు
- ప్రజల ఆకాంక్షలే లక్ష్యం
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ గెలుపు ధీమా

2లో

### ప్రజా విశ్వాసమే మా బలం: బట్టి విక్రమార్క

- మున్సిపల్ ఫలితాలు ప్రజా పాలనకు మద్దతు
- విద్య, వైద్యం, ఉపాధిపై ప్రభుత్వ కట్టుబాటు
- పారదర్శక పాలన బలోపేతానికి సంకల్పం

2లో

### నల్గొండలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం: కోమటిరెడ్డి

- 48 వార్డుల్లో 27 కాంగ్రెస్ ఖాతాలో
- హైదరాబాద్‌కు దీటుగా నల్గొండ అభివృద్ధి హామీ
- వారానికి రెండు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటన

2లో

### హామీలు అమలు చేస్తున్నందుకే ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం: జూపల్లి

- 70 శాతానికి పైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు
- ఆర్థిక ఇబ్బందులున్నా గ్యారెంటీల అమలు

2లో

## మున్సిపల్ ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన: కేటీఆర్

750 వార్డుల్లో విజయం సాధించామని ప్రకటన.. అధికార దుర్వినియోగంపై ఆరోపణలు

సీపీఐతో కలిసి పోటీ చేసినట్లు వెల్లడి

2లో

## నల్లగొండ కౌంటింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆందోళన



- 14వ వార్డు ఫలితంపై వివాదం
- రీకౌంటింగ్ కోరినా పట్టించుకోలేదని ఆరోపణ
- మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి అరెస్ట్

నల్లగొండ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

నల్లగొండ మున్సిపల్ కౌంటింగ్ కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. 14వ వార్డు ఫలితంపై భారత రాష్ట్ర సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తమ అభ్యర్థి ఆరు ఓట్ల తేడాతో గెలిచిన తర్వాత ఫలితాన్ని మార్చారని పార్టీ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించిన అనంతరం ఫలితాల్లో మార్పు చేశారని, రీకౌంటింగ్ కోరినా అధికారులు వినిపించుకోలేదని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. దీంతో కౌంటింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఉద్రిక్తత పెరగడంతో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో..

పర్యావరణ పరిరక్షణ దిశగా

## టీజీఎస్ఆర్టీసీ అడుగులు

- దేశంలోనే తొలి విద్యుత్ బస్సుల పునర్నిర్మాణ కార్యాచరణ
- 2027 నాటికి 2,800 విద్యుత్ బస్సుల లక్ష్యం
- కొత్త డిపోలు, ఛార్జింగ్ కేంద్రాలకు ప్రణాళిక

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ హిత విద్యుత్ బస్సులను ప్రోత్సహిస్తూ పాత డీజిల్ బస్సులను విద్యుత్ వాహనాలుగా మార్చే పునర్నిర్మాణ సాంకేతికతను అమలు చేయడం ద్వారా దేశంలోనే తొలి సంస్థగా నిలవనుంది. హైదరాబాద్ నగరంలో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

## ఫలించిన కవిత వ్యూహం..

# వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ జెండా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసిన నేపథ్యంలో అనూహ్య ఫలితాలు వెలువడుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తం 10 వార్డులకు గాను 8 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒక్కో స్థానానికే పరిమితమయ్యాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుదారులు ఈ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా 40 మున్సిపాలిటీల్లోని 212 వార్డుల్లో పోటీ చేశారు. వడ్డేపల్లిలో 8 వార్డులు గెలుచుకోగా, సుల్తానాబాద్‌లో ఒక వార్డు, పెద్దపల్లిలో ఒకటి, మంథనిలో ఒకటి గెలిచారు. రామగుండంలో 10 వార్డుల్లో లీడ్ కొనసాగుతుండగా, ఆదిలాబాద్‌లో 8 మంది అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. మంచిర్యాలలో 4 స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ ముందంజలో ఉంది. ఓవరాల్‌గా సుమారు 40 వార్డులు గెలుస్తామని ఫార్వర్డ్ బ్లాక్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెక్ పెడుతూ చిన్న పార్టీల ప్రభావం పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. స్థానిక సమస్యలు, అభ్యర్థుల వ్యక్తిగత ప్రాచుర్యం ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ విజయం వెనుక కవిత వ్యూహం పనిచేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అక్కడ బలమైన నేతగా పేరున్న వడ్డేపల్లి శ్రీనన్న కొంతకాలం క్రితం తెలంగాణ జాగృతిలో చేరడం పార్టీకి బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. ఆయన చేరికతో స్థానిక స్థాయిలో మద్దతు పెరిగి ఈ ఫలితాలు సాధ్యమైనట్లు సమాచారం.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన బోణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు)** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బోణి కొట్టింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో ఆ పార్టీ అభ్యర్థి సమీప ప్రత్యర్థిపై విజయం సాధించారు. రాష్ట్రంలో విస్తృతంగా పోటీ చేసిన జనసేనకు ఈ గెలుపు శుభారంభంగా భావిస్తున్నారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నేరుగా ప్రచారంలో పాల్గొనకపోయినా, స్థానిక నాయకత్వం మరియు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేసిన కృషి ఫలితమిచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా యువత, మార్పు కోరుకునే ఓటర్లు జనసేన వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. మొత్తం 200కు పైగా స్థానాల్లో పోటీ చేసిన జనసేనకు ఈ తొలి విజయం



కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో పార్టీ స్థిరపడే ప్రయత్నాలకు ఇది బలమైన సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేరేడుచర్లలో జనసేన శ్రేణుల్లో ఇప్పుడు కొత్త ఉత్తేజం కనిపిస్తోంది. భవిష్యత్ ఎన్నికల్లో మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు ముందుకు సాగుతున్నారు.

## నల్గొండలో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం: కోమటిరెడ్డి

- 48 వార్డుల్లో 27 కాంగ్రెస్ ఖాతాలో
- హైదరాబాద్‌కు దీటుగా నల్గొండ అభివృద్ధి హామీ
- వారానికి రెండు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటన

**నల్గొండ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీ కట్టబెట్టిన నల్గొండ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనకు ఈ గెలుపు నిదర్శనమని పేర్కొన్నారు. మొత్తం 48 వార్డుల్లో కాంగ్రెస్ 27 స్థానాలు గెలుచుకోగా, భారత రాష్ట్ర సమితి 9, భారతీయ జనతా పార్టీ 4, ఇతరులు 8 స్థానాలు దక్కించుకున్నారు. ఈ ఫలితాలతో నల్గొండలో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. "నల్గొండ అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే నల్గొండ" అని ప్రజలు మరోసారి నిరూపించారని మంత్రి వ్యాఖ్యానించారు.
గెలుపొందిన కార్పొరేటర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచిస్తూ, ఓటమి చెందిన అభ్యర్థులు నిరుత్సాహపడవద్దని అన్నారు. తమ డివిజన్లలోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇకపై వారానికి రెండు రోజులు నల్గొండలోనే అందుబాటులో ఉంటానని మంత్రి ప్రకటించారు. ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## కరీంనగర్‌లో కమల వికాసం..

# బీజేపీ ఖాతాలో మేయర్ పీఠం

(మొదటి పేజీ తరువాయి)

ఆ ఓటుతో బీజేపీ బలం 34కు చేరడంతో ఎటువంటి ఇతర పార్టీల మద్దతు అవసరం లేకుండానే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకున్నప్పటికీ బీజేపీ జోరును అడ్డుకోవడంలో విఫలమైంది. ఈ ఫలితాలతో కరీంనగర్ మరోసారి బీజేపీకి బలమైన కంచుకోటగా నిలిచిందని పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి.
ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ నిర్వహించిన కార్యక్రమాలు, అభివృద్ధి నినాదాలు ఓటర్లను ఆకట్టుకున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. పాత నగర ప్రాంతాల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇచ్చి స్థానాలు గెలుచుకోవడం విశేషంగా మారింది. ఈ విజయంతో ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ బలాన్ని మరోసారి చాటుకున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా

# టీజీఎస్ఆర్టీసీ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా 2025 సెప్టెంబర్ 15న పునర్నిర్మాణ టెండర్లు ఆహ్వానించి, సెప్టెంబర్ 30న ప్రక్రియ పూర్తి చేసింది. మొత్తం 240 బస్సుల పునర్నిర్మాణాన్ని సాయి గ్రీన్ మొబిలిటీకి 200, కళ్యాణి పవర్‌ట్రెయిన్ లిమిటెడ్‌కు 40 బస్సులు కేటాయించారు.
2027 నాటికి నగర బయటి వలయ రహదారి పరిధిలో 2,800 విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఆరు నగర డిపోలలో 325 విద్యుత్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాది మరో 175 బస్సులు చేరనున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 19 అదనపు డిపోలలో ఛార్జింగ్ మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నారు.
అదనంగా 10 కొత్త డిపోలు, 10 కొత్త ఛార్జింగ్ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.392 కోట్ల వ్యయం అంచనా వేశారు. 2023లో ముషీరాబాద్ డిపోకు చెందిన ఓ డీజిల్ బస్సును విద్యుత్ బస్సుగా మార్చి విజయవంతంగా నడిపిన పైలట్ ప్రాజెక్ట్ ఇప్పటికే అమల్లో ఉంది. సంస్థ ఉపాధ్యక్షుడు, నిర్వహణాధికారి వై. నాగిరెడ్డి ప్రజలను ఈ పర్యావరణ హిత ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణా వినియోగం పెంచి, వ్యక్తిగత వాహనాలపై ఆధారాన్ని తగ్గిస్తే కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.




## తెలంగాణ మున్సిపల్ పోరులో

# కాంగ్రెస్ ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపించింది. మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇంకా పలు చోట్ల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా పూర్తి స్థాయి ఫలితాలు వెలువడాల్సి ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది. తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం మరింత బలపడిందని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

## మున్సిపల్ ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన: కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, 750 వార్డుల్లో విజయం సాధించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయని, తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని వ్యాఖ్యానించారు. 117 స్థానాల్లో మంచి ఫలితాలు సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. అనేక చోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ, ఇప్పటికే బేరసారాలు ప్రారంభమయ్యాయని అన్నారు. అయినప్పటికీ తమ పార్టీ బలాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా చాటుతున్నాయని పేర్కొన్నారు.
సింగరేణి ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీతో కలిసి పోటీ చేశామని, ఆ పార్టీకి మద్దతు ఇస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకు సీపీఐతో కలిసి వ్యూహాత్మకంగా పోటీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచారని, భవిష్యత్ ఎన్నికల్లో మరింత బలంగా ముందుకు సాగుతామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## మధిరలో టీడీపీ హ్యాట్రిక్ విజయం

- 17వ వార్డులో ములకలపల్లి వినయ్ కుమార్ గెలుపు
- 128 ఓట్ల మెజారిటీతో స్పష్టమైన ఆధిక్యం
- పోటీ చేసిన మూడు స్థానాల్లోనే విజయం

**మధిర, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణలో మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి పొత్తులో పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ ముచ్చటగా మూడు వార్డుల్లో విజయం సాధించింది. 17వ వార్డు నుంచి ములకలపల్లి వినయ్ కుమార్ 128 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
కౌంటింగ్ ప్రారంభం నుంచే వినయ్ కుమార్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు. చివరి ఫలితాల్లో ఆయన ప్రత్యర్థిపై గణనీయమైన మెజారిటీ సాధించారు. ఈ గెలుపుతో మధిరలో టీడీపీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది.
ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసిన మూడు స్థానాల్లోనే విజయం సాధించడం విశేషంగా మారింది. వంద శాతం స్ట్రైక్ రేట్‌తో మూడు స్థానాలను కైవసం చేసుకోవడం పార్టీకి ఉత్సాహాన్ని నింపింది. స్థానికంగా టీడీపీ బలాన్ని మరోసారి చాటుకున్నామని నాయకులు పేర్కొంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే జోష్ కొనసాగుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి

## ప్రజా విశ్వాసమే మా బలం: బట్టి విక్రమార్క

- మున్సిపల్ ఫలితాలు ప్రజా పాలనకు మద్దతు
- విద్య, వైద్యం, ఉపాధిపై ప్రభుత్వ కట్టుబాటు
- పారదర్శక పాలన బలోపేతానికి సంకల్పం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు ప్రజా పాలనపై ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయని ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ విజయాన్ని ప్రజల ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నామని, అదే సమయంలో మరింత బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.
గత రెండేళ్లుగా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబాటుతో పనిచేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే ధృఢ సంకల్పంతో తీసుకున్న నిర్ణయాలకు ఈ ఎన్నికల ఫలితాలు మద్దతుగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గం సమన్వయంతో అభివృద్ధి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమలవుతున్నాయని, అదే ప్రజా మద్దతుకు కారణమని చెప్పారు. కార్యకర్తల శ్రమకు, ప్రజల అపార మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మరింత పారదర్శకతతో, మరింత బాధ్యతతో ప్రజా పాలనను బలోపేతం చేయడం తమ సంకల్పమని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## నాది, రేవంత్ రెడ్డిది లక్కీ జోడి: మహేష్ కుమార్ గౌడ్

- సమన్వయంతో పార్టీ ముందుకు
- ప్రజల ఆకాంక్షలే లక్ష్యం
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ గెలుపు ధీమా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** నాది, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిది లక్కీ జోడి అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గతంలో డి. శ్రీనివాస్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి పార్టీని ఎలా నడిపారో అదే విధంగా తాము సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం, తాను కలిసి పనిచేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు ఉపయోగపడేలా అమలు చేస్తున్నామని, అందుకే ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని, ప్రజలు ప్రభుత్వ పనితీరుకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమన్వయంతో ముందుకు సాగుతున్న పార్టీకి ప్రజల ఆశీర్వాదం కొనసాగుతుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## నల్లగొండ కౌంటింగ్ కేంద్రంలో

# బీఆర్ఎస్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ఆయన అరెస్ట్‌తో కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితాలపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అధికారులు శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు చేపట్టారు.

## ఉమ్మడి ఖమ్మంలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. జిల్లాలోని అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అన్ని మున్సిపాలిటీల్లో స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ సత్తాచాటింది. అశ్వారావుపేటలో 22 వార్డులకు గానూ కాంగ్రెస్ 17 వార్డులు గెలుచుకోగా, భారత రాష్ట్ర సమితి 2, భారతీయ జనతా పార్టీ 1, ఇతరులు 2 స్థానాల్లో విజయం సాధించారు. ఇల్లెందులో 24 వార్డుల్లో కాంగ్రెస్ 19 గెలుచుకుని ఆధిపత్యం చాటింది. కల్లూరులో 20 వార్డుల్లో 12 స్థానాలను కాంగ్రెస్ దక్కించుకోగా, బీఆర్ఎస్ 6, బీజేపీ 1, ఇతరులు 1 స్థానాల్లో గెలిచారు. ఉప ముఖ్యమంత్రి మల్లూ భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిరలో కాంగ్రెస్ ఘన విజయాన్ని నమోదు చేసింది. 22 వార్డుల్లో 18 స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. బీఆర్ఎస్ ఒకటి, ఇతరులు మూడు వార్డులు గెలిచారు. వైరా, మధిర, ఎదులాపురం, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లో మొత్తం 117 వార్డులకు గానూ 83 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లో 46 వార్డులకు 36 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఇక కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఆసక్తికర పరిస్థితి నెలకొంది. 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో సీపీఐ 24, కాంగ్రెస్ 20, బీఆర్ఎస్ 9, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 5 చోట్ల విజయం సాధించారు. మేయర్ పీఠం కోసం 31 మంది కార్పొరేటర్ల మద్దతు అవసరముండగా, సీపీఐకి మద్దతు ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.

## హామీలు అమలు చేస్తున్నందుకే ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం: జూపల్లి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** హామీలు అమలు చేస్తున్నందుకే ఎన్నికలేవైనా ప్రజలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకే పట్టం కడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ సహా రాష్ట్రవ్యాప్తంగా 70 శాతానికి పైగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఫలితాలే పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత రెండేళ్లుగా ఆరు గ్యారెంటీలు సహా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని జూపల్లి తెలిపారు. ఎన్నికల్లో ప్రస్తావించని పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ విధానాలకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

# సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

◆ 23 వార్డుల్లో 17 కాంగ్రెస్ ఖాతాలో.

**సత్తుపల్లి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**





సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ఆధిపత్యం చాటింది. మొత్తం 23 వార్డుల్లో 17 వార్డులను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకోగా, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థులు 6 వార్డుల్లో విజయం సాధించారు. పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలవడం విశేషం. కాంగ్రెస్ పార్టీ విజయం నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచి గెలిపించారని, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

**వార్డు వారీగా ఫలితాలు (మెజారిటీతో):**

1వ వార్డు మట్టా ప్రసాద్ (కాంగ్రెస్)284 ఓట్లు, 2వ వార్డు వీరపనేని రాధిక (బీఆర్ఎస్)160 ఓట్లు, 3వ వార్డు బొంతు సుమలత (కాంగ్రెస్)270 ఓట్లు, 4వ వార్డు షేక్ మౌలాలి (కాంగ్రెస్)53 ఓట్లు, 5వ వార్డు షేక్ హకీమ్ భాష (కాంగ్రెస్)84 ఓట్లు, 6వ వార్డు తోట సుజలరాణి (కాంగ్రెస్)241 ఓట్లు, 7వ వార్డు మహమ్మద్ నసీమ (కాంగ్రెస్)27 ఓట్లు, 8వ వార్డు బండారు శరత్ చంద్ర (కాంగ్రెస్)305 ఓట్లు, 9వ వార్డు జగన్నాథం శ్రీను (కాంగ్రెస్)260 ఓట్లు, 10వ వార్డు మట్టా దేవజ్యోతి (కాంగ్రెస్)330 ఓట్లు, 11వ వార్డు మీర్జా (బీఆర్ఎస్)85 ఓట్లు, 12వ వార్డు జొన్నలగడ్డ లత (బీఆర్ఎస్)24 ఓట్లు, 13వ వార్డు ఉప్పు నాగమణి (కాంగ్రెస్)276 ఓట్లు,14వ వార్డు కుసంపూడి మహేష్ (బీఆర్ఎస్)96 ఓట్లు, 15వ వార్డు దూదిపాల రాంబాబు (కాంగ్రెస్)60 ఓట్లు, 16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు (కాంగ్రెస్)8 ఓట్లు, 17వ వార్డు కొత్తూరు తులసి (బీఆర్ఎస్)120 ఓట్లు,18వ వార్డు పర్స మానస (కాంగ్రెస్)90 ఓట్లు, 19వ వార్డు కర్నాటి విజయ్ కుమారి (కాంగ్రెస్)268 ఓట్లు, 20వ వార్డు బెల్లంకొండ రాము (బీఆర్ఎస్)180 ఓట్లు, 21వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి (కాంగ్రెస్)47 ఓట్లు, 22వ వార్డు ఎండి రెహానా బేగం (కాంగ్రెస్)88 ఓట్లు, 23వ వార్డు విరివాడ అపర్ణ (కాంగ్రెస్)47 ఓట్లు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం స్పష్టంగా కనిపించడంతో ఛైర్మన్ పీఠం ఎవరు అన్నది చూడాల్సిందే.



## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణకు రూ.30 కోట్లు నిధులు మంజూరు

◆ బీఆర్ఎస్ నేతల కృతజ్ఞతలు

**నాచారం, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం లోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణకు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి హైడ్రా కండిషనర్ రంగనాథ్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా చెరువులో పేరుకుపోయిన పూడిక, వ్యర్థ రసాయన జలాలు మరియు మొరుగునీటి కారణంగా గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి, నాచారం ప్రజలు తీవ్ర దోమల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువు సుందరీకరణ పనులు ప్రారంభమవడంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించాలని కోరగా, రెండో విడతలో ఆ చెరువు అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాచారం ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని నేతలు పేర్కొన్నారు.





# కట్టుదిట్టంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ

**మేడ్చల్–మల్కాజిగిరి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు)**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపును ప్రత్యేక కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టారు. ఆలియాబాద్ మున్సిపాలిటీ కౌంటింగ్ మజీద్‌పూర్‌లోని టి చైతన్య హై స్కూల్‌లో, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కౌంటింగ్ జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కౌంటింగ్ బైబిల్ కాలేజీలో నిర్వహించారు.జనరల్ అబ్జర్వర్ నిర్మల కాంతి వెస్లీతో కలిసి జిల్లా కలెక్టర్ స్వయంగా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరిచి బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాళ్లకు తరలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును పూర్తి చేసి, అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్ల లెక్కింపును ప్రారంభించారు.
కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో లెక్కింపు చేపట్టారు. మొత్తం ప్రక్రియను సీసీ కెమెరాల పర్యవేక్షణలో గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఫలితాలు ఆలియాబాద్ మున్సిపాలిటీ: కాంగ్రెస్-8, బీఆర్ఎస్-7, బీజేపీ-3, బీఎస్పీ-1, స్వతంత్ర-1.మూడుచింతలపల్లి మున్సిపాలిటీ:కాంగ్రెస్-9, బీఆర్ఎస్-14, బీజేపీ-1.ఎల్లంపేట్ మున్సిపాలిటీ:కాంగ్రెస్-8, బీఆర్ఎస్-12, బీజేపీ-4 గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



## నాచారం శాంతి గార్డెన్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**నాచారం, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం ప్రాంతంలోని శాంతి గార్డెన్‌లో రమేష్-లక్ష్మీ దంపతులు తమ నివాసంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసుని దివ్య కృప ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో మనోజ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, నికిల్, రోహిత్, వాసు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**తార్నాక, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**



డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వివేక్ పిలుపునిచ్చారు. ఈ నెల 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం మరియు లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో 2కే రన్ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వివేక్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని వర్గాలు కఠినంగా వ్యవహరించాలని, యువతను వాటి నుండి దూరంగా ఉంచాలని సూచించారు.లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ "తండాల్లో మద్యం వద్దు - విజ్ఞానం ముద్దు" అనే నినాదంతో సేవాలాల్ జయంతి సందర్భంగా ఈ రన్ నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వాలు డ్రగ్స్ నిషేధించినట్లే సంపూర్ణ మద్యపానం నిషేధించినప్పుడే సేవాలాల్ ఆశయాలు సాకారమవుతాయని అన్నారు.తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం అధ్యక్షుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ చూపిన శాంతి మార్గం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన విద్యా సంకల్పం సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు రాజేష్ చౌహాన్, పలు విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శివరాత్రి మహోత్సవాలకు ఆహ్వానం.!

◆ ముఖ్య అతిథిగా రావాలని మువ్వా విజయబాబుకు ఆహ్వానం

**సత్తుపల్లి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

అన్నపరెడ్డిపల్లిలో ఈ నెల 14నుంచి 16 వరకు నిర్వహించనున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి మహా శివరాత్రి మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మువ్వా విజయబాబును ఆలయ కమిటీ ఆహ్వానించింది. సత్తుపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరడలో కబడ్డీ పండగ



**రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం!**

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13(తెలంగాణ ముచ్చట్లు)**

ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, నేరడ గ్రామం ఆధ్యాత్మికతతో పాటు క్రీడా ఉత్సాహంతో ముస్తాబవుతోంది. మహా శివరాత్రి జాతరను పురస్కరించుకుని, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వరుసగా 45వ ఏడాది అత్యంత వైభవంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు.

క్రీడా సంబరం.. నగదు బహుమతుల వర్షం!

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి అత్యుత్తమ జట్లు ఈ పోటీల్లో పాల్గొనబోతున్నాయి. ఫిబ్రవరి 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు ఈ ఆటల పోటీలు ఉత్సాహంగా జరగనున్నాయి అని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు, నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

విజేతలకు అందించే బహుమతులు:

ప్రథమ బహుమతి: ₹50,001 + షీల్డ్

ద్వితీయ బహుమతి: ₹40,001 + షీల్డ్

తృతీయ బహుమతి: ₹30,001 + షీల్డ్

మొత్తం 9 బహుమతులతో పాటు క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు.

ముఖ్య అతిథులుగా ప్రముఖ రాజకీయ నాయకులు

ఈ క్రీడా వేడుకకు రాష్ట్ర స్థాయి నుండి కీలక నాయకులు విచ్చేస్తున్నారు:

ప్రారంభోత్సవం: ఫిబ్రవరి 15న ఉదయం 10:30 గంటలకు శ్రీ మల్లు భట్టి విక్రమార్క (తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి) చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

ముగింపు వేడుక: ఫిబ్రవరి 17న సాయంత్రం 7:30 గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కూనంనేని సాంబశివరావు గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

వీరితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు



కేవలం క్రీడలే కాకుండా, ఆధ్యాత్మికతకు పెద్దపీట వేస్తూ శివపార్వతుల కల్యాణం మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి 16: రాత్రి 8 గంటల నుండి డ్యాన్స్ బేబి డ్యాన్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు.

ఫిబ్రవరి 17: క్లాసికల్ డ్యాన్స్ మరియు ఇతర వినోద కార్యక్రమాలు గ్రామస్థులను అలరించనున్నాయి.

నిర్వాహకుల ఆహ్వానం

"గత 44 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తున్నాం. క్రీడాభిమానులు, భక్తులు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి" అని నేతాజీ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ లైన్ల మరమ్మతులతో సరఫరా నిలిపివేత

**చర్లపల్లి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ ఎన్ఎన్ కాలనీ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన లైన్ల మరమ్మతుల పనులు శనివారం (ఫిబ్రవరి 14) నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో 11 కేవీ విస్టా హోమ్స్ మరియు 11 కేవీ జమ్మిగడ్డ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు.విస్టా హోమ్స్, శుభోదయ కాలనీ, శివ సాయి నగర్, లక్ష్మీనరసింహ స్వామి కాలనీ, ఎన్ఎన్ కాలనీ, రోడ్ నెంబర్-1, జమ్మిగడ్డ, వెంకట సాయి ఎంక్లేవ్, వీఎన్ రెడ్డి కాలనీ, డి మార్ట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోతుందని అధికారులు వెల్లడించారు. పనులు పూర్తయ్యిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని, వినియోగదారులు సహకరించాలని చర్లపల్లి-2 ఏఈ (ఆపరేషన్) టి. బాలరాజు కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టకు 330 ప్రత్యేక బస్సులు

- ప్రతి 10 నిమిషాలకు ఈసీఐఎల్ నుంచి సర్వీసులు
- భక్తులకు టీజీఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

**కుషాయిగూడ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**




మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను నడపనుంది. కీసరగుట్టకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మొత్తం 330 ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసినట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. శనివారం నుంచి ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులోకి రానున్నాయి. ఈసీఐఎల్ బస్టాండ్ నుంచి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు సర్వీసు నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు.భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక బస్సులను నేరుగా గుట్టపై ఆలయం సమీపం వరకు అనుమతిస్తారు. ప్రధానంగా ఈసీఐఎల్, సికింద్రాబాద్ (బ్లూ సీ హోటల్), వెంకటాపురం, ఉప్పల్, అఫ్జల్‌గంజ్, కోటి, నల్లకుంట, తార్నాక తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా ప్రయాణించాలని డిపో మేనేజర్ వేణుగోపాల్ కోరారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున టీజీఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.

# శివనామస్మరణతో మారుమోగుతున్న నేరడ

- మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివాలయం

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి13(తెలంగాణ ముచ్చట్లు)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామ శివాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఏటా అత్యంత వైభవంగా జరిగే శివరాత్రి జాతర మహోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు.

**విద్యుత్ వెలుగుల్లో ఆలయ ప్రాంగణం**

ఉత్సవాల సందర్భంగా శివాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, తోరణాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లు, తాగునీరు మరియు చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.





**కనులపండువగా శివపార్వతుల కల్యాణం**

శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం రాత్రి 8:00 గంటలకు శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు, ప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి -13(తెలంగాణ ముచ్చట్లు)**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అశ్వారావుపేటలో హస్తం హవా.!

- అధిక వార్డుల్లో కాంగ్రెస్ విజయం
- కొన్ని చోట్ల బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్రుల ఆధిక్యం

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

అశ్వారావుపేట ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ముగిసింది. మొత్తం 16,850 ఓట్లకు గాను 12,849 ఓట్లు పోలయ్యాయి. ఫలితాల్లో అధిక వార్డుల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, కొన్ని వార్డుల్లో భారత్ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మరియు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.

**విజయం సాధించిన వార్డులవారిగా:**

వార్డ్-1లో కాంగ్రెస్ అభ్యర్థి దేరంగుల ప్రసాద్ 434 ఓట్లతో గెలుపొందగా, వార్డ్-2లో దగ్గుమల్ల మౌనిక 465, వార్డ్-3లో చిన్నంశెట్టి శ్రీను 467, వార్డ్-4లో కట్టా సింధూజ 333, వార్డ్-5లో కొట్టే నాగా సునీత 263, వార్డ్-6లో జుపల్లి శశికళ 350 ఓట్లతో గెలుపొందారు. వార్డ్-7లో బీఆర్ఎస్ అభ్యర్థి కొల్లి రవికిరణ్ 267 ఓట్లతో విజయం సాధించారు. వార్డ్-8లో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ రెహానా 309, వార్డ్-9లో కారం కనకదుర్గ 458, వార్డ్-10లో మిండా హరిబాబు 478, వార్డ్-11లో నార్లపాటి మహేష్ 390, వార్డ్-12లో అట్టం రమ్య 311, వార్డ్-13లో జూపల్లి రమేష్ బాబు 480 ఓట్లతో గెలుపొందారు. వార్డ్-14లో బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా ఉదయ జ్యోతి 302 ఓట్లతో విజయం సాధించగా, వార్డ్-15లో కాంగ్రెస్ అభ్యర్థి మొర్ల రాజేశ్వరి 324, వార్డ్-16లో దండబత్తుల ఆదిలక్ష్మి 344 ఓట్లతో గెలుపొందారు. వార్డ్-17లో బీజేపీ అభ్యర్థి గుంట గీతశ్రీ 258 ఓట్లతో విజయం సాధించారు. వార్డ్-18లో కాంగ్రెస్ అభ్యర్థి తిరుమలశెట్టి వెంకన్న 325 ఓట్లతో గెలుపొందగా, వార్డ్-19లో స్వతంత్ర అభ్యర్థి జీనుగు రవీంద్ర 196 ఓట్లతో విజయం సాధించారు. వార్డ్-20లో కాంగ్రెస్ అభ్యర్థి అంకరవల్లి నూర్జహాన్ 363, వార్డ్-21లో స్వతంత్ర అభ్యర్థి నార్లపాటి మౌనిక 261 ఓట్లతో గెలుపొందారు. వార్డ్-22లో కాంగ్రెస్ అభ్యర్థి నార్లపాటి దివాకర్ 374 ఓట్లతో విజయం సాధించారు. మొత్తంగా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది.

ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకం ఉంచి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని, అశ్వారావుపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. విజయంలో భాగస్వాములైన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం.. వెల్టూరులో సంబరాలు

**పెద్దమందడి,ఫిబ్రవరి13(తెలంగాణ ముచ్చట్లు):**

మున్సిపల్ ఎన్నికల్లో వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకున్న సందర్భంగా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు వడ్డె శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి వనపర్తి మున్సిపాలిటీ ను కైవసం చేసుకోవడంతో కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామంలోని ప్రధాన వీధుల్లో పార్టీ శ్రేణులు భారీగా చేరుకుని కాంగ్రెస్ విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకత్వంలో పార్టీ ఘన విజయం సాధించిందని తెలిపారు. ఎమ్మెల్యే కృషి వల్లే పార్టీ బలోపేతం అయి ప్రజల విశ్వాసాన్ని పొందిందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడం కూడా ఈ విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. వనపర్తి పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.అదేవిధంగా, వడ్డే శేఖర్ నేతృత్వంలో ఆయన టీం వనపర్తి మున్సిపాలిటీ 33వ వార్డు ఇన్చార్జిగా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని, ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి గెలుపుకు విశేషంగా కృషి చేశారు. ఎస్ ఎల్ ఎన్ మాధవి వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా పదవి చేపట్టబోతుందని తెలిపారు.ఎమ్మెల్యే సమర్థ నాయకత్వం, కార్యకర్తల సమన్వయం వల్లే పార్టీకి ఈ స్థాయిలో విజయాన్ని అందించగలిగామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ విజయంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొనగా, వెల్టూర్ లో సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి (బాబు రెడ్డి), మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య,సీనియర్ నాయకులు విజయ్ కుమార్, మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, మద్దూర్ వెంకటయ్య, మద్దూర్ నరసింహ,నరాల నాగభూషణ్, రవీందర్, చందు రెడ్డి, అనంతరెడ్డి, మహేష్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాగరాజు గౌడ్, నవీన్, రామచంద్రయ్య, మిల్లర్ రాజు, బండి ప్రవీణ్ కుమార్, గొర్రె వెంకటయ్య, రాములు, నరాల బాబు, లాల్ పలువురు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చర్లపల్లి చెరువుకు త్వరలోనే సుందరీకరణ పనులు పూర్తి చేస్తాం

**– హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**చర్లపల్లి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని చర్లపల్లి చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి సుందరీకరణ పనులను వేగవంతం చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్‌లోని తన కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చర్లపల్లి చెరువు ఆధునీకరణ పనులు ఆలస్యమవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే విధంగా మౌలిక వసతులు, అందమైన వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్ తదితర సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 33వ వార్డులో కాంగ్రెస్ గెలుపు.. ప్రచారంలో వడ్డే శేఖర్ కీలక పాత్ర

**వనపర్తి,ఫిబ్రవరి13(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి మున్సిపాలిటీ 33వ వార్డు ఇన్చార్జిగా వ్యవహరించిన పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు వడ్డే శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ గెలుపుకు విశేషంగా కృషి చేశారు. ప్రచార సమయంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టడంలో నాయకులు కీలక పాత్ర పోషించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ విజయంతో మాధవి మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టబోతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి ఈ విజయాన్ని అందించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వడ్డే శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గెలుపొందిన ఎస్ఎల్ఎన్ మాధవిని కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ ఎల్ ఎన్ మాధవి నాయకత్వంలో వనపర్తి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో వడ్డే శేఖర్‌తో పాటు మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, మద్దూర్ వెంకటయ్య, మద్దూర్ నరసింహ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



# నేరడలో కబడ్డీ పండగ

## రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం!

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13(తెలంగాణ ముచ్చట్లు)**

ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, నేరడ గ్రామం ఆధ్యాత్మికతతో పాటు క్రీడా ఉత్సాహంతో ముస్తాబవుతోంది. మహా శివరాత్రి జాతరను పురస్కరించుకుని, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వరుసగా 45వ ఏడాది అత్యంత వైభవంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు.

**క్రీడా సంబరం.. నగదు బహుమతుల వర్షం!**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి అత్యుత్తమ జట్లు ఈ పోటీల్లో పాల్గొనబోతున్నాయి. ఫిబ్రవరి 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు ఈ ఆటల పోటీలు ఉత్సాహంగా జరగనున్నాయి అని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు, నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

**నిర్వాహకుల ఆహ్వానం**

**"గత 44 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తున్నాం. క్రీడాభిమానులు, భక్తులు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి" అని నేతాజీ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు కోరుతున్నారు.**

**విజేతలకు అందించే బహుమతులు:**

ప్రథమ బహుమతి: ₹ 50,001 + షీల్డ్
ద్వితీయ బహుమతి: ₹ 40,001 + షీల్డ్
తృతీయ బహుమతి: ₹ 30,001 + షీల్డ్

మొత్తం 9 బహుమతులతో పాటు క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ రాజకీయ నాయకులు

**ఈ క్రీడా వేడుకకు రాష్ట్ర స్థాయి నుండి కీలక నాయకులు విచ్చేస్తున్నారు:**

ప్రారంభోత్సవం: ఫిబ్రవరి 15న ఉదయం 10:30 గంటలకు మల్లు భట్టి విక్రమార్క (తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి) చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

**ముగింపు వేడుక:** ఫిబ్రవరి 17న సాయంత్రం 7:30 గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వీరితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

**ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు**

కేవలం క్రీడలే కాకుండా, ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేస్తూ శివపార్వతుల కల్యాణం మరియు భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ఫిబ్రవరి 16:** రాత్రి 8 గంటల నుండి డ్యాన్స్ బేబి డ్యాన్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు.

**ఫిబ్రవరి 17:** క్లాసికల్ డ్యాన్స్ మరియు ఇతర వినోద కార్యక్రమాలు గ్రామస్థులను అలరించనున్నాయి.

# నీతి, నిజాయితీతో ఆదర్శ మున్సిపాలిటీల నిర్మాణం

- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి,ఫిబ్రవరి13(తెలంగాణ ముచ్చట్లు):

నీతి, నిజాయితీతో పాలన అందించి మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని శిబిర కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల ఆశీర్వాదంతో వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేశారని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ



ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి 75 శాతం ప్రజలు మద్దతుగా నిలిచారని అన్నారు.మత రాజకీయాలు చేస్తున్న బిజెపి రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిన బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని ఎమ్మెల్యే మేఘా రెడ్డి విమర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెండ్ చేసిన వారిని భవిష్యత్తులో పార్టీలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.అనంతరం నూతనంగా విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, విజయం సాధించిన వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రజల మద్దతు..



- ప్రజా ప్రభుత్వంపై నమ్మకానికి ఈ గెలుపే నిదర్శనం: డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13(తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో జరిగిన మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించారు.
ఈ ఫలితాలు రాష్ట్రంలో సాగుతున్న ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం నేడు ఘనమైన ఆదరణగా మారిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గం మొత్తం సమష్టిగా పనిచేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి కీలక రంగాల్లో సాధికారత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ భారీ విజయం ప్రభుత్వ పారదర్శక పరిపాలనకు, అభివృద్ధి కార్యాచరణకు లభించిన గౌరవంగా ఆయన భావిస్తున్నారు. కార్యకర్తల నిరంతర శ్రమ, ప్రజల అభివృద్ధి కాంక్ష ఈ గెలుపుకు పునాదులని డిప్యూటీ సీఎం కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమైన ఈ ఆదరణ భవిష్యత్తులో రాబోయే మరిన్ని మార్పులకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి ఆకాంక్షలకు అనుగుణంగా మరింత బాధ్యతతో, కట్టుబాటుతో పనిచేస్తామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

# జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు.!

- మున్సిపాలిటీలలో కాంగ్రెస్ ఘన విజయం
- సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు.


సత్తుపల్లి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రజా పాలనపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు,



అభిమానులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి సమిష్టి కృషి, పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని మంత్రి అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచారని, అభివృద్ధి మరియు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, సేవలను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో నడిచిందని మంత్రి కొనియాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రికి మంత్రి తుమ్మల హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును బాధ్యతగా స్వీకరించి, మరింత పారదర్శకంగా, ప్రజానుకూలంగా పాలన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.







# కరుణాపురంలో హైనా సంచారం!

- అప్రమత్తంగా ఉండాలంటున్న ఆటవి శాఖ అధికారులు
- తక్షణమే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్

ధర్మసాగర్,ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

కరుణాపురం గ్రామ పరిధిలో శుక్రవారం ఉదయం అనుమానాస్పద జంతు పాదముద్రలు కనిపించడం గ్రామస్తుల్లో ఆందోళనకు కారణమైంది. ఉపాధి పనులకు వెళ్తున్న సమయంలో గ్రామస్థులు ఈ పాదముద్రలను గమనించి వెంటనే స్థానిక సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ రీనా అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో వారు గ్రామానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.
పరిశీలన అనంతరం ఇవి పులి లేదా చిరుతకు చెందినవి కావని, హైనా జాతికి చెందిన జంతువు పాదముద్రలుగా భావిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సమీప ప్రాంతాల్లో హైనా సంచరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. హైనా జంతువులు పశువులపై దాడి చేసే ప్రమాదం ఉండటంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ సూచించింది. ముఖ్యంగా బావుల దగ్గర లేదా గ్రామ సరిహద్దుల్లో పశువులను కట్టే వారు జాగ్రత్తలు పాటించాలని, వీలైనంత వరకు ఇళ్ల సమీపంలోనే పశువులను ఉంచుకోవాలని సూచించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రతన్ లాల్ గ్రామ ప్రజలకు పలు సూచనలు చేస్తూ, ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పరిస్థితిపై అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# గిరిజనుడికి మేయర్ పదవి

- కూనంనేని సంచలన ప్రకటన

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు)

కొత్తగూడెం కార్పొరేషన్‌లోని అత్యధిక వార్డుల్లో విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రెడీ అయింది. తాజాగా ఫలితాలపై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కొత్తగూడెంలో ప్రజలు సీపీఐని ఆదరించారు.
కేటీఆర్ కూడా ఫోన్ చేసి మద్దతు ఇచ్చారు. ఇండిపెండెంట్లు కూడా మద్దతు ఇస్తున్నారు. మేయర్ పదవిని కైవసం చేసుకుంటాం. ఇప్పటివరకు మేము కాంగ్రెస్‌తో ఎలాంటి చర్చలు చేయలేదు.



జాతీయ స్థాయిలో పార్టీ నిర్ణయం ప్రకారం ముందుకు వెళ్తాం. మేయర్ పదవిని గిరిజనులకే ఇస్తామని కూనంనేని సంచలన ప్రకటన చేశారు. ఇదిలా ఉంటే.. సీపీఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇలాఖాలో ఆ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకోనుండటంతో.. ఆ పార్టీ వర్గాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# అధిక మోతాదులో ఐరన్ ట్యాబ్లెట్లు.. 19 మంది విద్యార్థులు అస్వస్థత

- మహారాష్ట్ర చంద్రాపూర్‌లో ఘటన

మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో ఓ జిల్లా పరిషత్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన ఆందోళన కలిగించింది. భద్రావతి తహసీల్ పరిధిలోని భండేలి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అధిక మోతాదులో ఐరన్ ట్యాబ్లెట్లు తీసుకోవడంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి లోనయ్యారు. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రతి సోమవారం పాఠశాల విద్యార్థులకు ఐరన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తుంటారు. అయితే మంగళవారం రోజున కూడా కొందరు విద్యార్థులు అదనంగా ఐరన్ మాత్రలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. టీచర్లు లేని సమయంలో ఈ మాత్రలు సేవించినట్లు సమాచారం. అధిక మోతాదు కారణంగా బుధవారం రాత్రి నుంచి విద్యార్థుల్లో వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపించాయి. విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో పాఠశాల యాజమాన్యం వెంటనే అంబులెన్సులను పిలిపించి వారిని జిల్లా ఆస్పత్రికి తరలించింది.
వైద్యుల సమాచారం ప్రకారం 16 మంది విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. మరో ముగ్గురు విద్యార్థులను పరిశీలనలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా పరిషత్ సీఈవో ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. పాఠశాలల్లో ఆరోగ్య కార్యక్రమాల అమలులో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం తలెత్తకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

# మడిపల్లి–ఎల్కతుర్తి డబుల్ లేన్ రహదారికి రూ.13 కోట్ల ఆమోదం

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 13: (తెలంగాణ ముచ్చట్లు)

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామం నుండి ఎల్కతుర్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జంక్షన్ వరకు 5 కిలోమీటర్ల పొడవున డబుల్ లేన్ బీటీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.13 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.
ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గొర్రె మహేందర్ వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవతోనే ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని ఆయన పేర్కొన్నారు. జీవో నం.205ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శుక్రవారం జారీ చేసినట్లు తెలిపారు. రహదారి నిర్మాణ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు



చెప్పారు. ఈ రహదారి పూర్తయితే ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభించడంతో పాటు వ్యాపార, విద్యా, అత్యవసర సేవల రాకపోకలు వేగవంతం అవుతాయని వివరించారు. ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# చాణిక్య సర్వేనే నిజమైంది

- మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్ సక్సెస్
- 95శాతం సక్సెస్ రేట్ తో చాణిక్య సర్వే ఫలితాలు
- విలేకరుల సమావేశంలో చాణిక్య స్ట్రాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్ట్రాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్ట్రాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.



# వడ్డేపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 100 ఓట్ల మెజార్టీతో యుగంధర్ రెడ్డి విజయం

జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి13 (తెలంగాణ ముచ్చట్లు):

వడ్డేపల్లి మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన ఐదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాయక్ యుగంధర్ రెడ్డి 100 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ యుగంధర్ రెడ్డి ఏకపక్షంగా ఆధిక్యం కొనసాగించారు.మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఎనిమిది వార్డుల్లో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఒక వార్డులో, టీఆర్ఎస్ పార్టీ మరో వార్డులో గెలుపొందాయి. ఎనిమిది వార్డులను కైవసం చేసుకోవడంతో మున్సిపాలిటీలో ఆ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. విజయానంతరం పార్టీ నాయకులు మాదన్న, అంజి తదితరులు యుగంధర్ రెడ్డిని అభినందించారు. కార్యకర్తలు, స్థానికులు, మున్సిపాలిటీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ఐదుగురిపైకి దూసుకెళ్లిన కారు.. ఆరేళ్ల బాలుడు మృతి

- ఫేర్‌వెల్ పార్టీ తర్వాత విషాదం
- అదుపు తప్పి కుటుంబంపైకి దూసుకెళ్లిన వాహనం
- పరారైన విద్యార్థి అరెస్ట్

**లక్నో, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఫేర్‌వెల్ పార్టీ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న 12వ తరగతి విద్యార్థి కారుపై నియంత్రణ కోల్పోయి ఐదుగురిపైకి దూసుకెళ్లిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో విషాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో ఆరేళ్ల బాలుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రమాదం అనంతరం కారు వదిలేసి పరారైన విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, 21 ఏళ్ల గౌరవ్ సింగ్ గురువారం సాయంత్రం ఫేర్‌వెల్ కార్యక్రమం అనంతరం కారులో ఇంటికి బయలుదేరాడు. వేగంగా వెళ్తున్న కారు ముందుగా రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. ఆ ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న వ్యక్తి కిందపడగా, వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చొని ఉన్న ఒక కుటుంబంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అర్మాన్, సాధనా పటేల్, ఆమె తల్లి మీనా దేవి గాయపడ్డారు. సాధనా ఆరేళ్ల కుమారుడు దీక్షాంత్‌ను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈఆటో డ్రైవర్ అవధ్ బిహారీ కూడా గాయాలతో చికిత్స పొందుతున్నాడు. కారు పల్టీలు కొట్టిన తర్వాత విద్యార్థి గౌరవ్ సింగ్ తన స్నేహితుడితో కలిసి అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి కారణమైన కారును జప్తు చేసి, విద్యార్థిని అరెస్ట్ చేశారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.

# మహీంద్రా 'ఉడో' ఆటోరిక్షా విడుదల

మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ తమ కొత్త త్రీవీలర్ ఆటోరిక్షా 'ఉడో'ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. పరిచయ ధరను రూ. 3,58,999గా ప్రకటించింది. విమానాల రూపకల్పన నుంచి ప్రేరణ పొందిన ఈ మోడల్‌లో ఆధునిక సాంకేతికతతో పాటు డ్రైవర్, ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇచ్చినట్టు సంస్థ వెల్లడించింది.

'ఉడో'లో పూర్తి మోనోకోక్ నిర్మాణం కల్పించారు. పైలట్ సీట్ రూపకల్పన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రయాణికుల కోసం విశాలమైన హెడ్‌రూమ్, లెగ్‌రూమ్ అందించారు. సీట్లను స్టైలిష్‌గా రూపొందించారు. ఇండిపెండెంట్ రియర్ సస్పెన్షన్, డ్యుయల్ ఫోర్క్ ఫ్రంట్ సస్పెన్షన్ వ్యవస్థలతో గుంటల రోడ్లపై కూడా మెరుగైన ప్రయాణ అనుభూతి లభిస్తుందని కంపెనీ పేర్కొంది. ఈ ఆటోరిక్షాలో 11.7 కిలోవాట్ గంటల సామర్థ్యం గల లిథియం అయాన్ బ్యాటరీ అమర్చారు. ఇది 10 కిలోవాట్ గరిష్ఠ శక్తి, 52 న్యూటన్ మీటర్ టార్క్‌ను అందిస్తుంది. ఒక్కసారి పూర్తి ఛార్జ్‌తో 265 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని సంస్థ చెబుతుండగా, సాధారణ వినియోగంలో సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ లభించే అవకాశం ఉందని అంచనా. ఇందులో రీజనరేటివ్ బ్రేకింగ్ వ్యవస్థతో పాటు రివర్స్ థ్రోటిల్, హిల్ హోల్డ్, క్రీప్ మోడ్ వంటి సౌకర్యాలు అందించారు. రేంజ్, రైడ్, రేస్ అనే మూడు డ్రైవింగ్ మోడ్‌లు ఉన్నాయి. రేస్ మోడ్‌లో గరిష్ఠంగా గంటకు 55 కిలోమీటర్ల వేగం అందుకుంటుందని సంస్థ వెల్లడించింది. ఎలక్ట్రిక్ త్రీవీలర్ విభాగంలో పెరుగుతున్న పోటీ మధ్య 'ఉడో' విడుదలతో మార్కెట్‌లో మరింత చైతన్యం ఏర్పడనుంది.



# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి, భట్టి మార్క్..



- మధిర, వైరా మున్సిపాలిటీ పై మూడు రంగుల జెండా
- కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ..
- ఫలించిన మంత్రి పొంగులేటి వ్యూహాలు
- మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీలో పెరిగిన జోష్...

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13(తెలంగాణ ముచ్చట్లు )

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు ఆదరణ లభిస్తోంది.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన దూకుడు ప్రదర్శిస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి కార్పోరేషన్, 7 మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన హవాను చూపించింది. 118 వార్డుల్లో 84 స్థానాలు కైవసం చేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ ను చూపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ గెటు తాకనీయను అన్నట్టుగానే ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఘోరంగా ఓడించారు. ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర మున్సిపాలిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన వ్యూహాలను రచించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పట్టు బిగించారు. దాంతో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీలో తన సత్తాను మరోసారి చాటారు. కల్లూరు, సత్తుపల్లి, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ లలో విపక్షాలను టార్గెట్ చేసి ప్రసంగాలు రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది. బీఆర్ఎస్, సీపీఎం పార్టీల అభ్యర్థులను కంటి మీద కునుకు లేకుండా వ్యూహాలు రచించారు.

**మధిర, వైరా మున్సిపాలిటీ పై మూడు రంగుల జెండా..**

పట్టు వదలని విక్రమార్కుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరో మారు రుజువయ్యింది. మధిర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని పట్టుబట్టి ఓవైపు పార్టీ శ్రేణులను కదిలించారు, పోరాట స్ఫూర్తిని నింపారు. మరోవైపు రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా మధిర అభివృద్ధికి చేస్తున్న కృషిని ఓటర్లకు తానే స్వయంగా వివరించి వారి మనసు గెలిచి ఘన విజయం సాధించారు. అన్ని తానై ముందుకు నడిచిన భట్టి విక్రమార్క తిరుగులేని ప్రజా నాయకుడని తాను ఓ క్యాడర్ లీడర్ అని మరోసారి నిరూపించుకున్నారు. భట్టి విక్రమార్క ఏ పని చేసిన పద్ధతి ప్రకారం చేస్తారు ఫలితం సాధిస్తారని మరోసారి స్పష్టమైంది. గత పది సంవత్సరాలు మన పార్టీ అధికారంలో లేదు, మున్సిపాలిటీ కూడా మన చేతిలో లేదు ఆ పార్టీ అభివృద్ధి నిధులు కూడా మంజూరు చేయలేదు ఈ సమయంలో మధిర ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ బోర్డు పై ఒత్తిడి తెచ్చి పనులు చేయించడం సాధ్యం కానీ పని అని విజ్ఞుడైన, ప్రజాస్వామ్యవాది భట్టి విక్రమార్క మౌనంగా భరించారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది డిప్యూటీ సీఎం గా ఆర్థిక, విద్యుత్తు మరియు ప్రణాళికా శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేతికి వచ్చాయి.

**కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ..**

ఇదే అదును తనను వరుసగా ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కింది అని భావించిన డిప్యూటీ సీఎం తన ఏళ్ల నాటి కలను సహకారం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపారు. రాజకీయ పొత్తులు, కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ప్రచారం, అభివృద్ధి ఎత్తుగడ ప్రతి అంశంలో అనుకున్నట్టు ముందుకు వెళ్లి అద్భుత విజయాన్ని ప్రజానాయకుడు మన భట్టి విక్రమార్క అందిపుచ్చుకున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ, నిత్యం విమర్శలతో విషం చిమ్మే విపక్షాలను పల్లెత్తు మాట అనకుండా, చిన్న అల్లరి లేకుండా అదరక, బెదరక తాను నమ్మిన పద్ధతుల్లో ముందుకెళ్లి భట్టి భేష్ అనిపించుకున్నారు. మధిర మున్సిపాలిటీలో ఏ పార్టీ బలం ఎంతో వాస్తవంగా వివరించి టిడిపితో కూటమిగా బరిలో దిగారు. 22 వార్డుల్లో టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థులు మూడు వార్డుల్లో పోటీలో నిలవగా మిగిలిన 19 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు.

**ఫలించిన మంత్రి పొంగులేటి వ్యూహాలు...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, కల్లూరు, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక నుంచి ప్రచారం వరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ ను చూపించారు. అయా మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో తన ప్రసంగాల్లో బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేస్తూ ముందు సాగారు. ఎన్నికల చివరి రోజున కమ్యూనిస్టు పార్టీలను, బీఆర్ఎస్ పార్టీని నాయకులకు అల్టిమేట్ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈ ఎన్నికల్లో కూడా తన మార్క్ ను చూపించారు. ఖమ్మం జిల్లాలో 118వార్డులో 84 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దాంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వారావుపేట, కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. ఏదులాపురం, సత్తుపల్లి, కల్లూరు, అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 21 స్థానాలకు సరిపెట్టుకుంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మరింత జోష్ పెరిగే అవకాశం ఉందని రాజకీయ నాయకులు చెప్తున్నారు.

**మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ పెరిగిన జోష్...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కు జోష్ పెరిగింది. ఏ ఎన్నికై న కాంగ్రెస్ పార్టీదే హవా అనట్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. గతంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన పట్టు కొనసాగించిన ఈ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం తన సత్తాను చాటి ప్రతిపక్షాలను మట్టుకురిపించింది.

# కౌన్సిలర్లుగా దంపతులు.. చైర్మన్, వైస్ చైర్మన్ కూడా వీరే..?



- కౌన్సిలర్ లుగా గెలుపొందిన దంపతులు
- మీడియా ఫ్యామిలీ నుంచి కౌన్సిలర్ లు
- అప్పటి మాజీలు ఇప్పుడు తాజా కౌన్సిలర్లు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయ్యాయి. మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

మొత్తం 22 వార్డులలో 17 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. బిజెపి పార్టీ నుండి ఒక అభ్యర్థి గెలుపొందారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం మీద నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది.

**కౌన్సిలర్ లుగా గెలుపొందిన దంపతులు**

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రముఖ కాంగ్రెస్ నేత జూపల్లి రమేష్ బాబు జూపల్లి శశికళ దంపతులు కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేశారు. 6వ వార్డు నుంచి జూపల్లి శశికళ.. 13వ వార్డు నుంచి జూపల్లి రమేష్ బాబు లు పోటీచేసి గెలుపొందారు. జూపల్లి శశికళ మున్సిపల్ చైర్మన్.. జూపల్లి రమేష్‌బాబు వైస్ చైర్మన్ రేసులో ఉన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలో అధికారంగా ప్రకటించనున్నారని తెలుస్తుంది. ఒకే ఇంటి నుండి కౌన్సిలర్లుగా గెలుపొందడమే కాకుండా.. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కూడా దక్కనున్నాయని ప్రచారంతో వీరి ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది.

**మీడియా ఫ్యామిలీ నుంచి కౌన్సిలర్ లు**


కౌన్సిలర్ గా గెలుపొందిన వారిలో విలేకరులు వారి భార్యలు ఉన్నారు. సీనియర్ విలేకరి కొల్లి రవికిరణ్ బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి 7వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందారు. పాత్రికేయ, రాజకీయ రంగాల్లో అనుభవజ్ఞుడైన కొల్లి రవికిరణ్ స్థానికంగా ప్రజాధరణ కలిగి ఉన్నారు. విలేకరి కట్టా శ్రీనివాసరావు సతీమణి కట్టా సింధుజా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి 4వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈమె తండ్రి చిరంజీవి నాయుడు సిపిఐ(ఎం) పార్టీ జిల్లా స్థాయి నాయకుడుగా రాజకీయాల్లో ఉన్నారు. మరో విలేకరి నక్కా సత్యనారాయణ సతీమణి కారం కనకదుర్గ కాంగ్రెస్ పార్టీ నుండి 9వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈమె అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో 373 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందడం విశేషం! కారం కనకదుర్గ పై పోటీ చేసి ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఊకే సుమలత కూడా విలేకరి తాళం ధర్మ సతీమణి కావడం మరో విశేషం. ఇంకో విలేఖరి షేక్ వలీపాషా సతీమణి షేక్ రెహనా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు.

**అప్పటి మాజీలు ఇప్పుడు తాజా కౌన్సిలర్లు**

7వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కొల్లి రవికిరణ్ 2014లో అశ్వారావుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో గెలుపుకు దూరమయ్యారు. ఆ తర్వాత 2015లో పేరాయిగూడెం ఎంపీటీసీ గా గెలుపొందారు. మళ్లీ ఇప్పుడు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి 10వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన మిండా హరిబాబు 2014 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పేరాయిగూడెం వార్డు మెంబర్ గా గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 మండల పరిషత్ ఎన్నికల్లో పేరాయిగూడెం ఎంపీటీసీగా గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ మళ్ళీ మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందడంతో హ్యాట్రిక్ సాధించినట్లు అయ్యింది. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి 12వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన అట్టం రమ్య 2019 గ్రామపంచాయతీ ఎన్నికల్లో అశ్వారావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఇలా మాజీలు తాజాగా గెలవడం విశేషంగా మారింది.

# గోపాల్పూర్ గ్రామంలో మట్టి గోడ కూలి యువకుడు మృతి

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 13: (తెలంగాణ ముచ్చట్లు)



ఎల్కతుర్తి మండలం పరిధిలోని గోపాల్పూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెండ్యాల సాంబరాజు (39) అనే యువకుడు మట్టి గోడ కూలి మృతి చెందాడు.

స్థానికుల వివరాల ప్రకారం, గురువారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఇంటి అడ్డంగా ఉన్న మట్టి గోడకు ఆనుకుని సాంబరాజు తన భార్య, కూతురుతో కలిసి మంచం వేసుకుని నిద్రిస్తున్నాడు. ఆ సమయంలో అకస్మాత్తుగా మట్టి గోడ కూలి వారిపై పడింది. గోడ నేరుగా సాంబరాజుపై పడటంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు.

ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది వచ్చి పరిశీలించగా, అప్పటికే సాంబరాజు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ప్రమాదంలోభార్య, కూతురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారం అని గ్రామస్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.







# కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ప్రారంభం

మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి శుక్రవారం మాఘబహుళ ఏకాదశి సందర్భంగా గణపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు. ఫిబ్రవరి 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జాతర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.



# సేవా తీర్థం నుంచి నూతన పరిపాలనకు శ్రీకారం



- మోదీ చారిత్రాత్మక నిర్ణయాలు
- కర్తవ్య భవన్ సముదాయాల జాతికి అంకితం
- తొలి రోజే ప్రజాహిత ఫైళ్లపై సంతకాలు
- రైతులు, మహిళలు, యువతకు భారీ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** భారత పరిపాలనా వ్యవస్థలో చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన పరిపాలనా కేంద్రం "సేవా తీర్థం" నుంచి కీలక నిర్ణయాలు ప్రకటించారు. దశాబ్దాల నాటి పాత మౌలిక సదుపాయాలకు స్వస్తి పలుకుతూ కర్తవ్య భవన్ 1, కర్తవ్య భవన్2 సముదాయాలను జాతికి అంకితం చేశారు. ఇది కేవలం భవనాల సముదాయం కాదని, నవ భారత పనితీరు, పారదర్శక పాలనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సెంట్రల్ విస్టాలో చెల్లాచెదురుగా ఉన్న ప్రధానమంత్రి కార్యాలయం, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్, క్యాబినెట్ సెక్రటేరియట్ వంటి కీలక విభాగాలను ఒకే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లోకి తరలించారు. దీనివల్ల శాఖల మధ్య సమన్వయం పెరిగి నిర్ణయాల ప్రక్రియ వేగవంతం అవుతుందని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం 11 కీలక మంత్రిత్వ శాఖలు ఈ సముదాయాల్లో కొలువుదీరనున్నాయి.

నూతన కార్యాలయంలో అడుగుపెట్టిన తొలి రోజే ప్రధాని మోదీ ప్రజాహిత ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం అందించే "PM రాహత్" పథకాన్ని ప్రారంభించారు. మహిళా సాధికారతకు ఊతమిస్తూ 2029 నాటికి 6 కోట్ల మంది మహిళలను లఖ్పతి దీదీలుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని రూ.2 లక్షల కోట్లకు పెంచుతూ రైతులకు అండగా నిలిచారు. అలాగే రూ.10,000 కోట్ల కార్పస్‌తో స్టార్టప్ ఇండియా 2.0 ఫండ్‌కు ఆమోదం తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ సముదాయాలను 4స్టార్ GRIHA గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మించారు. సుమారు రూ.1,189 కోట్ల వ్యయంతో 2.26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో సోలార్ ప్యానెల్స్, నీటి రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ, డిజిటల్ ఇంటిగ్రేషన్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్యార్థం కేంద్రీకృత రిసెప్షన్, పబ్లిక్ ఇంటర్‌ఫేస్ జోన్‌లు ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలనను మరింత సులభతరం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది.








# కర్మయోగంతో శక్తివంతమైన భారత్ నిర్మాణం

- అఖిల భారత సదస్సుకు రాష్ట్రపతి ప్రారంభం
- 'శక్తివంతమైన భారత్ కోసం కర్మయోగం' జాతీయ ప్రచారానికి శ్రీకారం
- ఓం శాంతి రిట్రీట్ సెంటర్ రజతోత్సవాల ఆరంభం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో నిర్వహించిన అఖిల భారత సదస్సును ప్రారంభించారు. అదే సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంస్థ చేపట్టిన 'శక్తివంతమైన భారత్ కోసం కర్మయోగం' అనే దేశవ్యాప్త ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురుగ్రామ్‌లోని ఓం శాంతి రిట్రీట్ సెంటర్ రజతోత్సవాలను కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ఆధ్యాత్మికత మనకు మౌలిక విలువలను, నైతిక దిశానిర్దేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. సమాజానికి నిస్వార్థ సేవ చేయడం అంటేనే కర్మయోగమని, అదే వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన కర్తవ్యాన్ని సమర్థంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఆధ్యాత్మిక సంస్థలు సమాజంలో నైతిక విలువలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కర్మయోగం భావన ద్వారా సేవాస్ఫూర్తిని పెంపొందించి శక్తివంతమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, ఆధ్యాత్మిక గురువులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఈ ప్రచార కార్యక్రమం ద్వారా యువతలో సేవాభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# హజారీబాగ్‌లో ఏనుగుల బీభత్సం.. ఐదుగురు గ్రామస్థుల మృతి

- అర్ధరాత్రి గ్రామంలోకి దూసుకొచ్చిన ఏనుగుల గుంపు
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలి
- గాయపడిన వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స



ఝార్ఖండ్ రాష్ట్రంలోని హజారీబాగ్ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చుర్చు బ్లాక్ పరిధిలోని గొండ్వార్ గ్రామంలో ఐదు ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించింది. ఈ దాడిలో ఐదుగురు గ్రామస్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉండటం మరింత విషాదాన్ని మిగిల్చింది. అర్ధరాత్రి 1 నుంచి 2 గంటల మధ్య అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగుల గుంపు ఆహారం కోసం గ్రామంలోకి ప్రవేశించింది. భుయాన్ వర్గానికి చెందిన ఓ ఇంటిలో ధాన్యం నిల్వలు ఉండటంతో ఆ ఇంటిని లక్ష్యంగా చేసుకున్నాయి. ఏనుగుల అలికిడికి నిద్రలేచిన కుటుంబ సభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఇంటి బయట ఉన్న ఏనుగులు వారిపై దాడి చేసి తొక్కేయడంతో నలుగురు కుటుంబ సభ్యులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయాడు.

ఈ ఘటనలో మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని షేక్ భిఖారీ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు రాత్రి వేళ ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. తూర్పు అటవీ విభాగం అధికారి వికాస్ కుమార్ ఉజ్వల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బొకారో-రామ్‌ఘర్ సరిహద్దుల మీదుగా ఈ ఏనుగుల గుంపు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. హజారీబాగ్ వైపు వస్తాయని ఊహించలేదని, అంగో గ్రామానికి సమీపంలోని గొండ్వార్‌లో ఆహారం కోసం ఇళ్లపై దాడి చేసినట్లు వెల్లడించారు. అటవీశాఖ బృందాలు ఏనుగులను తిరిగి అడవిలోకి తరలించే చర్యలు చేపట్టాయి.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి విడత ముగింపు

- మూడు వారాల విరామం తర్వాత మార్చి 9న మళ్లీ ప్రారంభం
- బడ్జెట్‌పై ఉభయ సభల్లో వాడీవేడీ చర్చలు
- వాణిజ్య ఒప్పందం, పుస్తక అంశాలపై దుమారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి భాగం శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం అనంతరం మళ్లీ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ, రాజ్యసభల్లో బడ్జెట్‌పై విస్తృత చర్చలు జరిగాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన కేటాయింపులు, పన్ను మార్పులు, సంక్షేమ పథకాలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం అంశం సభలో ప్రస్తావనకు రావడంతో చర్చలు మరింత ఉత్కంఠగా మారాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాజీ సైన్యాధిపతి ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని ప్రచురితం కాని అంశాలను ప్రస్తావించడం సభను కుదిపేసింది. ఈ వ్యాఖ్యలపై అధికారపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా, సభలో కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బడ్జెట్‌పై మరిన్ని చర్చలు, అనుబంధ బిల్లుల ఆమోదం కోసం మార్చి 9న ప్రారంభమయ్యే రెండో విడత సమావేశాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తాటికల్లు – గ్రామీణ జీవనంలో సంప్రదాయం, జాగ్రత్తలతోనే మేలు





తాటి చెట్టుతో ముడిపడిన జీవనం తాటి చెట్టు నుంచి సేకరించే తాటికల్లు (కల్లు) తెలుగు ప్రాంతాల్లో సంప్రదాయ పానీయంగా గుర్తింపు పొందింది. తెల్లవారుజామున తాటి చెట్టెక్కి మట్టికుండల్లో కల్లు సేకరించే దృశ్యాలు గ్రామీణ జీవితంలో సాధారణమని పెద్దలు చెబుతున్నారు. తాటి చెట్టు రైతులకు అదనపు ఆదాయ వనరుగా కూడా నిలుస్తుందని పేర్కొంటున్నారు.

తాజాగా తీసుకున్నప్పుడు లక్షణాలు తాజాగా సేకరించిన తాటికల్లు స్వల్ప తీపి రుచితో, స్వల్పంగా నురుగు ఉన్నట్టుగా ఉంటుందని తెలిసింది. ఉదయం వేళల్లో తీసుకున్న కల్లు మితంగా తీసుకుంటే శరీరానికి చల్లదనం ఇస్తుందని కొందరు పేర్కొంటున్నారు. అయితే సేకరించిన కొంతసేపటికే అది పులిసే స్వభావం కలిగి ఉండటంతో త్వరగా మార్పులు చోటుచేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు.

**- ఆరోగ్య పరంగా జాగ్రత్త అవసరం**

తాటికల్లు మద్యం లక్షణాలు కలిగి ఉండే పానీయమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మితిమీరిన వినియోగం వల్ల కాలేయ సమస్యలు, అలవాటు ప్రమాదం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా శుభ్రత లేని పరిస్థితుల్లో సేకరించిన కల్లు ఆరోగ్యానికి హానికరమవుతుందని పేర్కొంటున్నారు. గర్భిణులు, యువత, ఆరోగ్య సమస్యలున్నవారు దీనికి దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

సంప్రదాయం - బాధ్యతతోనే కొనసాగాలి తాటికల్లు గ్రామీణ సంస్కృతిలో భాగమైనప్పటికీ, ఆరోగ్య పరమైన అవగాహనతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మితంగా, శుభ్రతతో సేకరించిన పానీయాలనే వినియోగించాలని సూచిస్తున్నారు. సంప్రదాయం కొనసాగాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకునే జాగ్రత్తలు కూడా తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఇరాన్‌పై అమెరికా సైనిక ఒత్తిడి..

- మధ్యప్రాచ్యానికి జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ తరలింపు
- కరేబియన్ నుంచి పర్షియన్ గల్ఫ్ వైపు ప్రయాణం
- అణు చర్చలు విఫలమైతే చర్యల హెచ్చరిక
- పశ్చిమాసియాలో రెండు విమాన వాహక నౌకలు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13 (తెలంగాణ ముచ్చట్లు):** అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌకగా గుర్తింపు పొందిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని పెంచడమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు విఫలమైతే సైనిక చర్యలకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు ఫలితం ఇవ్వకపోతే దాడులకు దిగేందుకు సిద్ధమనే సంకేతాలను అమెరికా ఇస్తోందని నిపుణులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన నౌకలు అందుబాటులో ఉంటాయి.

ఈ నౌకతో పాటు ఆధునిక విధ్వంసక నౌకలు కూడా మధ్యప్రాచ్యం వైపు ప్రయాణిస్తున్నాయి. గతంలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు వ్యతిరేకంగా చేపట్టిన చర్యల్లో కూడా ఈ నౌక నుంచి యుద్ధ విమానాలు పాల్గొన్నట్లు నివేదికలు ఉన్నాయి. తాజా తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి తీవ్రమయ్యే ప్రమాదం ఉందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## బాలీవుడ్ కోటలో సౌత్ జెండా..

# అక్కడ కూడా మనోళ్లదే ఆధిపత్యం

ఒకప్పుడు దక్షిణాది సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ హీరోయిన్లను తీసుకురావడానికి నిర్మాతలు ప్రయత్నించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాన్ ఇండియా ట్రెండ్ ప్రభావంతో బాలీవుడ్లో దక్షిణాది హీరోయిన్ల హవా స్పష్టంగా కనిపిస్తోంది. వరుస భారీ చిత్రాల్లో ప్రధాన పాత్రలు దక్కించుకుంటూ సౌత్ హీరోయిన్లు అక్కడ కూడా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నయనతార, తమన్నా, సమంత, రష్మిక మందన్న వంటి స్టార్ హీరోయిన్లు హిందీ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించారు. ఇప్పుడు నూతన తరం హీరోయిన్లు కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా సాయి పల్లవి, సారా అర్జున్, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే, కళ్యాణి ప్రియదర్శన్ లాంటి హీరోయిన్లు వరుస అవకాశాలతో బాలీవుడ్‌లో సందడి చేస్తున్నారు.

ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న సినిమాల్లో సౌత్ హీరోయిన్ల ప్రాధాన్యం ఎక్కువగా కనిపిస్తోంది. భారీ బడ్జెట్ చిత్రాల్లో ప్రధాన పాత్రలకు దక్షిణాది నటీమణులను ఎంపిక చేయడం అక్కడి దర్శక నిర్మాతల నమ్మకాన్ని చూపిస్తోంది. ఉత్తరాది ప్రేక్షకుల్లో పెరిగిన ఆదరణ కూడా ఈ మార్పుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు.

మరోవైపు, భారతీయ సినీ చరిత్రలో భారీ వ్యయంతో రూపొందుతున్న రామాయణ చిత్రంలో సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తుండటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించిన శ్రీలీల కూడా హిందీ చిత్రరంగ ప్రవేశానికి సిద్ధమవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రంతో ఆమె బాలీవుడ్‌లో అడుగుపెట్టనుంది.

అలాగే కీర్తి సురేష్ సైతం వరుస ప్రాజెక్టులతో తన మార్కెట్‌ను విస్తరించుకుంటున్నారు. సౌత్‌లో వచ్చిన గుర్తింపుతో మళ్లీ హిందీ సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్న భాగ్యశ్రీ బోర్సే వంటి నటీమణులు కూడా కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు.

భాషా పరిమితులు తగ్గిపోతున్న ఈ సమయంలో భారతీయ సినిమా ఒక్కటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సౌత్ హీరోయిన్ల ప్రభావం రోజురోజుకు పెరుగుతూ ఉండటం పరిశ్రమలో కొత్త ధోరణిగా మారింది.

## నేనూ మంచిదాన్నై వుండేదాన్ని!

హా.. లో హ అని వుంటే..
చెప్పిన ప్రతిదానికీ గొర్రెలా తలఊపి వుంటే..
నేను మంచిదాన్ని అయి వుండేదాన్ని.

పెట్టిన ఆంక్షల హద్దులోనే వుండి వుంటే..
నన్ను కట్టడి చేసిపెట్టిన రీతి రివాజుల్ని
ప్రశ్నించి వుండకుంటే..
నేనూ మంచిపిల్లనే అయి వుండేదాన్ని.

మాటే నిర్బంధం అయిన చోట
ప్రశ్నలు కురిపించాను.
సంస్కృతి, సాంప్రదాయాల పరదాలు చించి
మనుస్మృతిని కాల్చి బూడిద చేశాను.

నా యదను కప్పిపెట్టి
గొంతుకి బిగుసుకుపోయే చున్నీని తీసి
అవతల పారేసాను.
గుమ్మానికి వేళాడదీసిన
పరువు మర్యాదల్ని
గుమ్మంతోసహా ధ్వంసం చేశాను.

నేను
పితృస్వామ్యం మెడమీద నిలబడి
నా స్వేచ్ఛని ప్రకటించాను.
నా ఆస్తిత్వాన్ని
తమ పిడికిలిలో బిగించిపెట్టిన మనుషులందర్నీ
వెలేసాను.

వాళ్ళ అడుగులకి మడుగులొత్తుతూ
కాలికింద చెప్పులా పడివుంటే
నేనూ మంచిదాన్ని అయి వుండేదాన్ని
కానీ,
స్వాభిమానాన్ని ఎంచుకున్నాను నేను!!

**- దియా విఘ్నేష్**



## మేడం సార్ మేడం అంతే..!

## కుర్రాళ్లను కవ్విస్తున్న పూజిత పొన్నాడ

తెలుగు చిత్రసీమలో తన అందం, నటనతో గుర్తింపు తెచ్చుకున్న పూజిత పొన్నాడ మొదటిసారి ఊపిరి చిత్రంతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత ప్రేమమ్ సినిమాలో కాలేజీ విద్యార్థినిగా కనిపించి తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిన్న పాత్రలతోనే మంచి గుర్తింపు సంపాదించిన పూజిత, ఆరంభం నుంచే తన క్యూట్‌నెస్‌తో ప్రేక్షకుల మనసు దోచుకుంది.

అయితే ఆమెకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చిత్రం రంగస్థలం. ఇందులో ఆది పిని శెట్టి ప్రేమికురాలు పద్మ పాత్రలో కనిపించిన పూజిత, తక్కువ సన్నివేశాలే ఉన్నప్పటికీ తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చినప్పటికీ, ఆశించిన స్థాయి గుర్తింపు మాత్రం రాలేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాల్లో నటించి తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఇటీవల హరిహర వీరమల్లు సినిమాలో ప్రత్యేక గీతంలో మెరిసి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అలాగే తమిళ చిత్రంలోనూ నటిస్తూ తన పరిధిని విస్తరించుకుంటోంది.

సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లో కూడా పూజిత చురుకుగా ఉంటోంది. తాజాగా పంచుకున్న చిత్రాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. సాంప్రదాయ మరియు ఆధునిక దుస్తుల్లో కనిపిస్తూ తన అందంతో యువతను ఆకట్టుకుంటోంది. అందం, నటన రెండూ ఉన్నప్పటికీ ఇంకా పెద్ద అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ నటి, మంచి కథలు వస్తే తప్పకుండా మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.





## లిటిల్ హార్ట్స్‌తో భారీ విజయం..

## ఎక్కువ సినిమాలు చేయకపోవడానికి ఇదే కారణమంటున్న శివానీ నాగారం

ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై అనూహ్య విజయాన్ని అందుకున్న లిటిల్ హార్ట్స్ చిత్రంతో నటి శివానీ నాగారం ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే సమీకరణ స్థాయిని దాటడం విశేషంగా నిలిచింది. ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించిన మౌళి, శివానీ నాగారం, జయకృష్ణలకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా శివానీ నటనకు మంచి గుర్తింపు వచ్చింది.చిన్న చిత్రాల ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన శివానీ, ఒకే సినిమాతో మంచి పేరు సంపాదించింది. ప్రస్తుతం ఆమె హే భగవాన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. 2024లో నటిగా మంచి ఆరంభం లభించిందని, 2025 నాటికి ప్రేక్షకుల మద్దతు పెరిగిందని, 2026లో పూర్తిస్థాయి వాణిజ్య కథానాయికగా ఎదుగుతున్నాననే భావన కలుగుతోందని తెలిపింది. తాను ఎక్కువ సినిమాలు చేయకపోవడానికి కారణం కూడా వివరించింది. “ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు, మంచి కథ ఉన్న చిత్రాల్లో నటించడమే ముఖ్యమని నమ్ముతాను. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తాను” అంటూ స్పష్టం చేసింది. మంచి కథలు, బలమైన పాత్రలు ఉంటేనే ఒప్పుకుంటానని తెలిపింది. ప్రస్తుతం చేస్తున్న ‘హే భగవాన్’ చిత్రం గురించి మాట్లాడుతూ, ఇందులో ఓ ఆసక్తికరమైన రహస్య అంశం ఉందని, అది కథలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. సినిమా మొదటి భాగంలోనే ఆ రహస్యం బయటపడుతుందని, ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగిస్తుందని వెల్లడించింది. ఈ చిత్రంలో తాను సంప్రదాయ కుటుంబానికి చెందిన యువతిగా కనిపిస్తానని, నటిగా ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందని తెలిపింది. సినిమాలు, వెబ్ కథలు రెండూ సమానంగా ముఖ్యమని, ప్రేక్షకులను అలరించే పాత్రలు చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పింది. తెలుగు అమ్మాయిలు కూడా చిత్రసీమలోకి వచ్చి మంచి విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే తనకు బలమని శివానీ నాగారం పేర్కొంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA.Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in